గౌరవనీయ న్యాయమూర్తి శ్రీరాఘవేంద్ర సింఘ్ చౌహాన్

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి టి. అమర్ నాథ్ గౌడ్

ఎఫ్.సి.ఎ.సంఖ్య.97/2006

**తీర్పు:**(గౌరవనీయ న్యాయమూర్తి శ్రీరాఘవేంద్ర సింఘ్ చౌహాన్ గారిచే వెలువరించబడినది.)

అప్పీలుదారురాలైన శ్రీమతి చిట్టి శారదాదేవి ఈ కోర్టులో హాజరైనది.ఆమె తన ఆధార్ కార్డును సమర్పించింది. ఆమె గుర్తింపును రుజువు చేయుట కొరకు ఆమె తరపు న్యాయవాది శ్రీ సి.ఎ.శేషగిరి రావు ఆమెను గుర్తించెను. శ్రీ చిట్టి జయ నరసింహాశర్మ ప్రతివాది కూడా ఈ కోర్టులో హాజరుగా ఉన్నాడు.అతని గుర్తింపును రుజువు చేయుటకు అతడు తన ఆధార్ కార్డునుసమర్పించెను. అతడు తన తరపు న్యాయవాది శ్రీ పి. నాగేంద్ర రెడ్డిచే గుర్తించబడెను.

కక్షిదారులిరువురూ హిందూమత ఆచార వ్యవహారముల ప్రకారము తేది. 01-09-1983 నాడు విజయవాడలో వివాహము చేసికొనిరి.వారి మధ్య బేదాభిప్రాయములు వచ్చుట వలన వారి దారులు వైరైనవి.తదుపరి, ప్రతివాది- భర్త విడాకుల కొరకు ఓ.పి. సంఖ్య. 105/2002 దాఖలు చేసెను.ప్రతివాది – భర్తకు అనుకూలముగా గౌరవనీయ ఫ్యామిలీ కోర్టు, వరంగల్ వారు విడాకుల డిక్రీని 06-02-2006 నాడు మంజూరు చేసిరి.ప్రతివాది – భర్తకు అనుకూలముగా గౌరవనీయ ఫ్యామిలీ కోర్టు, వరంగల్ వారు విడాకుల డిక్రీని 06-02-2006నాడు మంజూరు చేసిరి.

ప్రస్తుత అప్పీలు విచారణలో ఉండగా కక్షిదారులిరువురూ, భర్తకు అనుకూలముగా విడాకులు మంజూరు అయినప్పటికీ, వారి వివాదమును పరిష్కరించుకొని, ఒకే ఇంటి కప్పు క్రింద కలసి జీవనము సాగించ మొదలు పెట్టిరి.వారిరువురూ వారి కుమార్తె కొరకు వారి వైహాహిక సంబంధమును కొనసాగించ వలెనని నిర్ణయించుకొనిరి.2 వ పేజీ

అందువలన కక్షిదారులిద్దరూ సిపిసిలోని ఆర్డర్ XXIII (23) నిబంధన (3) ప్రకారము ఒక దరఖాస్తును దాఖలు చేసిరి. దానిలో వారు ప్రతివాది-భర్త ఫ్యామిలీ కోర్టు, వరంగల్ లో వేసిన ఒరిజినల్ సూట్ అనగా ఓ.పి.సంఖ్య.105/2002 వెనుకకు తీసికొనుటకు అనుమతి కోరుచూ,

తేది.06-02-2006నాడు ఇచ్చిన తీర్పు మరియు డిక్రీని అమలు చేయకుండుటకు, మరియు ప్రస్తుత అప్పీలు విఫలమైనదిగా ప్రకటించుటకు కోర్టువారికి మనవి చేసిరి.

కక్షిదారులిద్దరూ వారి వైవాహిక సమస్యలను పరిష్కరించుకొనిరనెడి వాస్తవము బట్టియు, కక్షిదారులిరువురూ తిరిగి కలిసికొనిన సంగతిని బట్టియు, గత చాలా సంవత్సరములుగా వారిద్దరూ భార్యభర్తలుగా జీవించుటను బట్టియూ, ప్రతివాది/భర్త తను వేసిన సూటును అనగా ఓ.పి. సంఖ్య.105/2002 వెనుకకు తీసికొనుటకు కోర్టువారు అనుమతినిచ్చిరి.అందువలన తేది.06-02-2006 నాడు ఇచ్చిన తీర్పు మరియు డిక్రీ చెల్లుబాటు కాదు. కాబట్టి, ప్రస్తుత అప్పీలు విఫలమైనది.దాని ప్రకారము ఉత్తర్వులు ఇవ్వబడినవి.

**శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ న్యాయమూర్తి**

**టి. అమర్ నాథ్ గౌడ్, న్యాయమూర్తి**

**తేదీ: 13.02.2019**